ఆకాశవాణి హైదరాబాద్

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 29.09.24 ఉదయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. స్వచ్ఛ భారత్ మిషన్ దేశ చరిత్రలో అతిపెద్ద ప్రజా ఉద్యమంగా నిలిచిందని, స్వచ్ఛత మన స్వభావంగా మారే వరకు ఈ ఉద్యమం కొనసాగాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు.
2. అమ్మ పేరుతో చెట్టు ప్రచారానికి అద్భుత స్పందన లభిస్తోందని, తెలంగాణ సహా పలు రాష్ట్రాలు లక్ష్యానికి మించి మొక్కలు నాటి సరికొత్త రికార్డు సృష్టించాయని ప్రధానమంత్రి ఈరోజు ఆకాశవాణి మన్ కీ బాత్ ప్రసంగంలో తెలిపారు.
3. మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.
4. కాలుష్య నివారణకు ఎలక్ట్రిక్ బస్సులను పెద్ద ఎత్తున ప్రవేశపెట్టనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

----------

**మన్ కీ బాత్ - 1**

అక్టోబర్ 2వ తేదీన పదేళ్లు పూర్తి చేసుకుంటున్న స్వచ్ఛ భారత్ మిషన్ భారతదేశ చరిత్రలో అతి పెద్ద ప్రజా ఉద్యమంగా నిలిచిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ విజయంతో వ్యర్థాల నుండి సంపద అనే మంత్రం ప్రజల్లో ప్రాచుర్యం పొందుతోందని ఆయన ఈ రోజు ఆకాశవాణి మన్ కీ బాత్ ప్రసంగంలో అన్నారు. పరిశుభ్రతకు సంబంధించి

జరుగుతున్న ఈ ప్రచారం ఒక రోజు లేదా ఒక సంవత్సరం మాత్రమే జరిగే ప్రచారం కాదని, స్వచ్ఛత' మన స్వభావం అయ్యే వరకు కొనసాగాలని స్పష్టం చేశారు.

BYTE

ఇటీవల తన అమెరికా పర్యటన సందర్భంగా అమెరికా ప్రభుత్వం దాదాపు 300 పురాతన కళాఖండాలను భారతదేశానికి తిరిగి ఇవ్వడాన్ని ప్రసావిస్తూ, గత దశాబ్దంలో అపహరణకు, అక్రమ తరలింపు కు గురైన ఇటువంటి అనేక కళాఖండాలు, పురాతన వస్తువులు చాలా వరకు దేశానికి తిరిగి రావడం సంతోషంగా ఉందని నరేంద్ర మోదీ తెలిపారు.

BYTE

అమ్మ పేరు తో ఒక చెట్టు- ఏక్ పేడ్ మా కే నామ్ ప్రచారానికి కూడా అద్భుత స్పందన లభించిందని, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాలు లక్ష్యానికి మించి మొక్కలు నాటి సరికొత్త రికార్డు సృష్టించాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

BYTE

**మన్ కీ బాత్ - 2**

ఈ నెలలోనే మరో ముఖ్యమైన ప్రచారం 'మేక్ ఇన్ ఇండియా కు కూడా 10 సంవత్సరాలు పూర్తి అయ్యాయని, ఈ ప్రచారం విజయవంతం కావడంలో దేశంలోని పెద్ద పరిశ్రమల నుండి చిన్న దుకాణదారుల వరకు ప్రతి ఒక్కరి సహకారం ఉందని ప్రధానమంత్రి అన్నారు. ఈ ప్రచారం ద్వారా ప్రతి వర్గానికి చెందిన ప్రజలకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు అవకాశం లభించిందని, నేడు భారతదేశం తయారీ రంగంలో శక్తిమంతంగా మారిందని పేర్కొన్నారు.

BYTE

మారుతున్న ఈ కాలంలో గేమింగ్, యానిమేషన్, రీల్ మేకింగ్, ఫిల్మ్ మేకింగ్ , పోస్టర్ మేకింగ్ వంటి నైపుణ్యాలు ముందుకు వస్తున్నాయని, ప్రతిభను, సృజనాత్మకతను ప్రోత్సహించడానికి సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ 'క్రియేట్ ఇన్ ఇండియా' అనే ఇతివృత్తం తో థీమ్‌తో 25 సవాళ్లను ప్రారంభించిందని ప్రధానిచెప్పారు.

BYTE

**మన్ కీ బాత్ – 3**

పదేళ్లు పూర్తి చేసుకున్న తన మన్ కీ బాత్ ప్రయాణం ప్రతి ఎపిసోడ్‌తో కొత్త గాథలు, కొత్త రికార్డులు, కొత్త వ్యక్తులను జోడించేవిధంగా ఒక ధారావాహికను సృష్టించిందని ప్రధానమంత్రి అన్నారు. 'దేశంలోని ప్రజలు సానుకూల సమాచారం కోసం ఎంతగా ఎదురుచూస్తున్నారో మన్ కీ బాత్ నిరూపించిందని చెప్పారు. 'మన్ కీ బాత్' కార్యక్రమం ఆధారంగా జరుగుతున్న క్విజ్ పోటీ లో Mygov.in వెబ్ సైట్ ను సందర్శించడం ద్వారా ఎవరైనా పాల్గొని. బహుమతులు గెలుచుకోవచ్చని పిలుపునిచ్చారు.

**ఎం కె బి- రాజశేఖర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సింగరేణి బొగ్గు గనుల్లో ఫిట్టర్ గా పని చేస్తున్న కె ఎన్ రాజ శేఖర్ తన హరిత ఉద్యమం గురించి ఈరోజు మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావించినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కృతజ్ఞతలు చెప్పారు. మా విలేకరి హరికృష్ణతో మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ తమ సమయంలో ప్రకృతి సేవ కోసం సమాజ సేవ కోసం కొంత సమయం కేటాయించాలని ఆయనకోరారు.

(Sound Byte- K.N Rajasekhar)

పిటిసి, భద్రాద్రి కొత్తగూడెం

**MKB REACTIONS:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కీ బాత్ ప్రసంగంపై పలువురి స్పందన

బైట్స్

పిటిసిలు

**ఎనౌన్స్ మెంట్**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదాన్ని ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ఈరాత్రి 8 గంటలకు పున ప్రసారం చేస్తుంది.

DESK

**సంపూర్ణత అభియాస్ షెడ్యూల్**

కేంద్ర ప్రభుత్వ సంపూర్ణతా అభియాన్ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట్ జిల్లా, నర్వ మండలంలో గర్భవతులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కేశవులు చెప్పారు. సాధారణ సుఖ ప్రసవాలను ప్రోత్సహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన ఆకాశవాణికి చెప్పారు.

బైట్ ... డాక్టర్ కేశవులు

పిటిసి, వనపర్తి

**బ్రెస్ట్ క్యాన్సర్**

రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కల్పించేందుకు హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో సుధారెడ్డి ఫౌండేషన్ నిర్వహించిన పింక్ పవర్ రన్ – 2024 కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటాయని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అన్నారు. మహిళల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని చెప్పారు. పింక్ పవర్ 5కె, 10కె

రన్ లో గెలుపొందిన వారికి ముఖ్యమంత్రి నగదు బహుమతులు అందజేశారు. అంతకుముందు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్ ఈ రన్ ను ప్రారంభించారు. PAC ఛైర్మన్ అరికెపూడి గాంధి, శాట్ ఛైర్మన్ శివసేనారెడ్డి, తదితరులు హాజరయ్యారు.

డెస్క్

**హార్ట్ డే మహబూబాబాద్**

ప్రపంచ హృదయ దినోత్సవం దినోత్సవం సందర్భంగా ఈరోజు అవగాహనా కార్యక్రమాలు జరుగుతున్నాయి. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఐ.ఏం.ఏ, ధరణి ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ అవగాహన వాకథాన్ నిర్వహించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నెహ్రూ మాట్లాడుతూ, రోజు వ్యాయామం చేయడంతో పాటు సమతుల్య ఆహారాన్ని తీసుకుంటే గుండె జబ్బుల భారిన పడకుండా ఉండవచ్చునని అత్యవసర సమయాల్లో సి.పి.ఆర్ ఏ విధంగా చేయాలో చేసి చూపించారు.

పిటిసి, మహబూబాబాద్

**పొన్నం ప్రభాకర్ – కరీంనగర్**

కరీంనగర్ లో ఎలక్ట్రిక్ బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు ప్రారంభించారు. కాలుష్య నివారణకు ఆర్టీసి విద్యుత్ బస్సులను తీసుకువచ్చిందని, జెబిఎం సంస్థ ఒప్పందంతో ఈరోజు కరీంనగర్ లో 35 విద్యుత్ బస్సులు ప్రారంభించామని మంత్రి తెలిపారు.

పిటిసి, కరీంనగర్

**లోక్ అదాలత్**

రాజన్న సిరిసిల్లా జిల్లాల్లో నిన్న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా 6 వేల 172 కేసులు పరిష్కరించి 2 కోట్ల 91 లక్షల రూపాయలకు పైగా రికవరీ చేసినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి హేమలత చెప్పారు.

పిటిసి, రాజన్న సిరిసిల్లా

**<u>లోక్ అదాలత్ సిద్దిపేట</u>**

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిన్న జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా 5 వేల 438 కేసులు పరిష్కరించినట్లు పోలీస్ కమిషనర్ అనురాధ తెలిపారు. లక్ష్యానికి మించి కేసులు పరిష్కరించామని ఆమె చెప్పారు.

పిటిసి, సిద్దిపేట